
# ఈ కధకు భాష్యం ఏమిటి?




హరిచందన

"బొల్లారం వెళ్ళే లోకల్ బండి నాలుగవ నంబరు ప్లాటుఫారంమీదకు కొద్ది నిముషములలో రానున్నది..."

మైకులోంచి వినిపించిన అనౌన్సుమెంటు మూడు భాషల్లో చెప్పినా అర్థం గానంత గజిబిజిగా వుంది.

కారణం– అనౌన్సర్ గొంతు మరీ ఘోరంగా వుండి యింక గ్రాత సౌలభ్యం లోపించడం ఒకటి, డీసెల్ యింజన్లు నాలుగు వరుసపెట్టి ఒకేసారి కోరస్‌గా కూత అందుకోవడం మరొకటి.

సికిందరాబాద్ స్టేషన్‌లో నాలుగోనెంబర్ ప్లాట్‌ఫారం అంటే నాకెందుకో చెప్పలేనంత యిష్టం. దానిమీద నాకెంతో అభిమానం. మరింకెంతో ఆప్యాయత. దాంతో నా అనుబంధం ఈనాటిది కాదు. సుమారు ఐదేళ్ళు దాటి వుంటుంది.

సాధారణంగా నాలుగో నెంబర్ ప్లాట్‌ఫాం ఉదయం తొమ్మిదీ-పది మధ్యా, సాయంత్రం ఐదూ–ఆరున్నర మధ్యా విపరీతమైన రద్దీగా వుంటుంది. అనునిత్యం నగరంలో వివిధ ప్రాంతాల్లో వుద్యోగాలేస్తున్న వ్యక్తులందర్నీ మోసుకుంటూ తీసుకెళ్ళా తని విధి నిర్వహణలో లోపంలేకుండా తిరిగే లోకల్ రైళ్ళు ఆ సమయంలో స్వల్ప వ్యవధిలో అక్కడ చోటు చేసుకుంటాయి. రెండు ట్రయిన్ల మధ్య తేడా అరగంట కంటే యెక్కువ వుండదు.

నాగరికత ఒళ్ళు విరుచునే ఆ చోట... ఎన్నో ప్రాంతాల్నుంచి ఎందరో మనుషులు... రకరకాల వేషభాషలు...

కళకళలాడే మొహాలో అదే ప్లాట్ ఫాం మీద ట్రైన్ దిగి, సాయంత్రం గూడు చేరుకువేవేళకు, అలసటతో– వాడిన ముఖాలో అక్కడకు చేరుకొనే వ్యక్తులందరూ దాదాపు నాకు పరిచయమే!

బార్బ్‌డ్ హెయిర్, రెడ్‌గౌను అమ్మాయీ..

టూత్ పేస్ట్ అడ్వర్టయిజ్‌మెంటు కోసం నిత్యం పోజు యిచ్చేటట్టుండే విధంగా పళ్ళు బయటికి కనిపించేలా నవ్వుతూ వుండే ఇంకో అమ్మాయీ...

కుళ్ళిన సీతాఫలానికి కళ్ళజోడు తగిలించేటట్టుండే, మసూచికం మచ్చల మధ్య వయస్కుడూ...

సగం కాలిన అగ్గిపుల్లకి రంగు కాయితం అంటించినట్టున్న పాతికేళ్ళ కుర్రాడూ...

తలపాగా మర్చిపోయిన రాజుల కాలానికి ప్రతినిధిలాగ కన్పించే ఓ దీన వదనుడూ...

బ్లాకులో టిక్కెట్లమ్మేవాడిలాగ 'దొంగ' చూపులు చూసే ఓ పెద్దాయనా...

దొరబాబు పోజుల్తో, జూనియర్ నాగేశ్వరరావులా కన్పించాలని మాటి మాటికీ క్రాపు సరి చేసుకుంటూ, అమ్మాయిల గుంపుకు అతి చేరువగా సంచరించే ఓ చిన్నవాడూ ...

'ఫలానా కంపెనీ వారి ట్రాలే బహు శ్రేష్ఠం – తప్పక వాడండి' అనే అడ్వర్టయిజ్ మెంటు కుర్చేలా నవీన నాగరికతకు ప్రతినిధిలా తన 'ఘన'వస్త్ర సంపదను కను విందు చేస్తున్న ఓ ఆంగ్లో యిండియన్ యువతీ ...

నాజూకైన వస్త్రాలు మీ రూపలావణ్యాలకు ప్రతిరూపాలని డబ్బా వాయించుకొనే భారీ బోంబే మిల్స్ వారి వస్త్రసుందరీ...

హేమమాలిని చీర కట్టులోని ప్రత్యేకతని

సంతరించుకొని, తన సొంతం చేసుకున్న మరో అందాల బొమ్మా...

హై హీల్స్‌తో ఎత్తుగా ఎదిగి, హైట్‌లో నైనా పురుషులతో సమానంగా కన్పించాలని పోటీలుపడే వుమెన్స్‌లిబ్ ప్రతినిధి ఒకామె!...

తెలుగు పేపర్ని కట్టి ఓ చంకనా, ఇంగ్లీషు పేపర్ని కట్టి ఇంకో చంకనా ఇరికించుకొని, ఓ చేతిలో కూరల సంచీ, మరో చేతిలో అల్యూమినియమ్ క్యారేజీతో మధ్యతరగతి మాష్టారూ ...

అయ్‌బాబోయ్!... ఇలా వర్ణించుకుంటూ పోతే ఒక స్పెషలిష్టుకి సరిపోయినంత మందిని వర్ణించవచ్చు. కాని, స్థలాభావంచేత యిక్కడితో ఆపేస్తున్నాను వీళ్ళందర్నీ గత ఐదేళ్ళుగా చూస్తున్నాను వీళ్ళలో ఏ మార్పూ రాలేదు వాళ్ళాగే.

ఇంత మందితోపాటు నేను రోజూ చూసే వ్యక్తి ఇంకొకడున్నాడు అతడు గుడ్డివాడు.

"ఫ్లాట్‌ఫాం అంటే (కథల) ప్లాటులకు నిలయం లేదా పుట్టినిల్లు" అని నా అంతరంగిక మిత్రుడు నిర్వచించిన ప్రకారం, అనునిత్యం నేను చూస్తున్న ఇంత మంది జీవితాల్ని కదిలిస్తే, అందులోంచి వచ్చే కథలన్నీ నేను ఓపిగ్గా వ్రాస్తే, తెలుగు దేశమ్మీద వున్న పత్రికలు చాలవు అని నాదో దురూహ.

వదిలేయండి!

అందుకని నేనూ అందర్నీ కదిలించే వుద్దేశ్యం మానుకొని, నన్ను కదిలించిన ఓ వ్యక్తి జీవితాన్నయినా చిత్రిద్దామని ప్రయత్నించేను. ఆ ప్రయత్నమే ఈ కథకు నాంది.

ప్రస్తావన ఏమిటీ అంటే...

ఆ గుడ్డివాణ్ని మొదట్లో నేను కొంత కాలం నిజంగా గమనించలేదు. ఓ రోజున అప్రయత్నంగా నా దృష్టి అతడి మీద పడింది.

కాలక్షేపానికోసం అతడితో వేసుకొన్న బాతాఖానీలో, కాలం అతన్ని నిర్దాక్షిణ్యంగా కాలరాచిన వైనం విని, నా వొళ్ళు గగుర్పొడిచింది.

నాందీ ప్రస్తావనలైపోయేయి. ఇక కథేమిటంటే ...

అతడి పేరు ఉదయ్. అతడు పుట్టు గుడ్డికాడు. ఇప్పుడతనికి ఓ ముప్ఫయ్యేళ్ళుంటాయ్. పదిహేనో యేట ప్రమాదవశాత్తూ రెండు కళ్ళూ పోయాయి.

అదీ ఎలాగంటే— దీపావళి సామాను కడుతూ పొటాష్, మనిజులా కలిపినూరాడట. ఆ రెండూ కలిపి నూరడం ప్రమాదకరమని అతడికి తెలీలేదు పాపం! ఇంకేముంది?—ఢాం మని నూరుతున్న మందు పేలిపోయి అతని ముఖాన కమ్మేసింది.

తెలివి తప్పిపోయి, మూడో రోజున కన్ను తెరిస్తే కంటికేం కనిపించలేదు. చూపు శూన్యమైపోయింది బాపురుమన్నాడు. ఆనాటి నుంచి ఉదయ్ కళ్ళు శాశ్వతంగా శభోదయాన్ని చూడలేకపోయాయి.

మరి చూపు రాదన్నారు డాక్టర్లు.

## వ్యాపార ప్రకటనల్లో సెక్స్!

వ్యాపార ప్రకటనలో 'సెక్స్ అప్పీల్' వలన ఉత్పత్తుల అమ్మకాలు విరివిగా పెరగకపోగా, వాటిపట్ల వ్యతిరేక భావం ఏర్పడటానికి అవకాశం వున్నదని పశ్చిమ జర్మనీలోని సార్ బుకెన్ విశ్వ విద్యాలయంలోని వాడకందార పరిశోధన కేంద్రంవారు తెలియచేశారు సెక్స్ అప్పీల్ వలన ప్రజలు ఆకర్షితులేయన్న విషయం కొంతవరకు మాత్రమే నిజం. స్త్రీలలో ముఖ్యంగా నలభై సంవత్సరాలు దాటిన వారిలో యిది వ్యతిరేక ఫలితాల నివ్వగలదు. సెక్స్‌ను ప్రదర్శించే వారిలో, స్త్రీలకంటె పురుషులే ఎక్కువ ఆకర్షణీయంగా వుంటున్నట్లు కూడా యీ పరిశోధనలో తేలింది. అయితే యీ ఆకర్షణ అమ్మకాల విషయంలో ఏ మాత్రం గ్యారంటీ యివ్వజాలవని యీ సంస్థవారు తెలియజేశారు. యూరపు దేశాలలోని యిటువంటి పరిశోధనా సంస్థలలో యిది చాల పెద్దది.

చిన్నప్పుడే తండ్రి పోయినఉదయ్‌ని కంటికి రెప్పలా కాచుకుంటూ, అష్ట కష్టాలూ పడి పెంచుకొస్తోంది అతడి తల్లి. ఈ లోగా ఈ దారుణం జరిగింది. దాంతో ఆమెకు వెన్ను విరిగినట్లయింది. కన్నకొడుకు మీద ఆమె పెట్టుకున్న ఆశలన్నీ కూలిపోయాయి. ఆ బెంగతో మంచం పట్టి ఆమె కన్ను మూసింది.

పదో క్లాసు వరకూ చదివిన ఉదయ్‌కి విలా బతకాలో తోచలేదు. అప్పి సాను లు వాపి. అయితే, అదృష్టవశాత్తు ఉదయ్‌కి దేవుడు కమ్మని కంఠాన్ని ప్రసాదించాడు. అదే అతనికి జీవనాధారమైంది.

ఒక్కసారి ఎటువంటి పాటనైనా వింటే చాలు దాన్ని ట్యూన్ పట్టేసి పాడగలడు. రాగజ్ఞానం వుంది. హైదరాబాద్ చేరుకున్న ఉదయ్‌కి అనుభవం నేర్పిన మొట్ట మొదటి పాఠం ఏమిటంటే - లోకల్ రైళ్ళు రద్దీగా వుంటాయనీ, అందులో బాగా పైసలు దొరుకుతాయనీనూ...

పెట్టెలో కుర్రకారుంటే వాళ్ళకు తగ్గ పాటలూ, (ఆరేసుకోబోయి పారేసుకున్న తరహావి) ముసలాళ్ళు వుంటే భక్తిరంజని రకం పాటలూ, లేడీస్ కంపార్ట్‌మెంట్ అయితే సంసార పక్షంగా వుండే రకరకాల పాటలూ పాడతాడు.


చూడలేడు కాబట్టి స్వరాన్ని బట్టి, పెట్టెలో ఎక్కువగా ఏ వయసుల వాళ్ళున్నారో యిట్టే గ్రహించేస్తాడు. గత పదిహేనేళ్ళుగా యిదే జీవితం గడుపుకొస్తున్నాడు ఉదయ్. రోజూ ఐదు రూపాయలైనా దొరుకుతాయనీ, రెండు పూటలా భోజనానికి యిబ్బంది లేదనీ అన్నాడు.


అసలీ కథకూడా అతడు ఏ కొద్ది మందికో చెప్పాడట! నేనూ ఎంతో బలవంతంగా ప్రయత్నించి అడిగిన మీదట గాని చెప్పలేదు.

'ఎందుకుసార్? చెప్పి ఏం ప్రయోజనం?' అంటాడు. నిజమే! నేను కథకుడ్ని కనుక ఆసక్తిగా అడిగాను. నాకొచ్చే జీతం రాళ్ళు చాలీ చాలనట్లు ఇంటి ఖర్చులకు సరిపోతాయి. కాని నేనేమన్నా ఆర్చగలనా? తీర్చగలనా?

అయితే ఎలాగైనా ఉదయ్‌కి సహాయం చెయ్యాలనిపించింది ఎలా చెయ్యడం? నాకొచ్చే ప్రతి పైసాకీ యింట్లో లెక్క అప్పజెప్పాల్సిందే! ఏం చెయ్యాలా అని తీవ్రంగా ఆలోచిస్తే, నాకో ఆలోచన వచ్చింది. నేను అతడికే విధంగానూ ఎక్కువ మొత్తంలో సాయం చెయ్యలేను. అందుకని ఈ సారి నేను ఏ కథ రాసినా, దానికొచ్చే పారితోషికం అతడి కివ్వాలని నిశ్చయించుకున్నాను.

చూస్తే అతడి కథే పాటుగా దొరికింది నాకు. నేనేదో పెద్ద ఉదారస్వభావి నసీ, ఉద్ధరించేసే సంస్కర్తననీ చెప్పుకోదలుచుకో లేదు. నేనూ సగటు మనిషినే. కాని కొంచెం వివేచనాజ్ఞానం వుంది. హెల్ప్ చెయ్యాలనే కోరిక వుంది. అంతే!







## ఈ కథకు భాష్యం ఏమిటి ?

ఉదయ్ ప్లాటునే కథగా మల్చి బ్రహ్మాండంగా వ్రాశాను. దాన్ని యిద్దరు ముగ్గురికి చదివి విన్పించాను. వాళ్ళూ బాగుందని ఏకగ్రీవంగా తీర్మానం చేసి, 'దీన్ని పోటీకి పంపవోయ్ — ప్రైజ్ గ్యారంటీ' అని సూచించారు — దాంతో ఆ కథని దాచిపెట్టి, కొన్నాళ్ళు పోయాక ఓ ప్రముఖ వారపత్రిక నిర్వహించిన కథల పోటీకి దాన్ని పంపించాను.

నా అదృష్టమో, నిజంగా కథలో ఆ వర్త వుందో నాకైతే తెలీదు గాని, దానికి మూడో బహుమతిగా రెండు వందల రూపాయలు వచ్చాయి.

కథ ప్రింటవడమూ, కొన్నాళ్ళు పోయాక పత్రిక నుంచి రెండొందల రూపాయల చెక్కు అందడమూ కూడా జరిగాయి.

ఈలోగా మా చెల్లాయ్ సుబ్బలక్ష్మి ఏడో నెల్లో పురిటికి వచ్చింది మా యింటికి.

"ఒరే పెద్దాడా! చెల్లాయి పురిటి ఖర్చులకు ఎలా లేదన్నా రెండొందలేనా అవుతాయిరా — ఏం చెయ్యడం ?" అంటూ అమ్మ రోజూ ఒకటే పని ప్రారంభించేది — అది వచ్చినప్పట్నుంచి.

దానికి తెలుసు! నేడో రేపో నాకు పత్రిక నుంచి డబ్బులొస్తాయని, దాన్ని నేను విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తానేమో అని దాని భయం. ముందు జాగ్రత్త కోసం రోజూ నా ముందు యిలా ఈ విషయం తెస్తూంటుంది.

నాకు విసుగొచ్చి ఓ రోజు "అయితే ఏం చెయ్యమంటావ్ ? ఇప్పట్లో మా కంపెనీ నుంచి బోనస్ గట్రా ఏమీ ఆశించనక్కర్లేదు. మరో నాలుగు నెలలైనా గడవందే, బోనస్ రాదు. జీతం అంతా తెచ్చి నీ చేతిలోనే పోస్తున్నాను కదా!" అని విసిరాను.

"అలాగంటే ఎలాగరా ? చెల్లెలి పురిటి ఖర్చులు ఒడ్డెక్కడమెలాగా ! నీ కేదో కథకి డబ్బు రావాలి కదా! నీ తోడబుట్టినదాని కోసం ఆ మాత్రం ఖర్చు చెయ్యలేవూ" అని అసలు విషయం వెళ్ళగక్కేసింది అమ్మ.

నే నేం చెప్పాలి ?

ఓ గుడ్డివాడికి దానం చేద్దామని నిర్ణయించుకున్నానని చెప్పనా ... ?

ఒకవేళ చెప్పినా 'తమ్మ మాలినధర్మమా?' అని అమ్మ అనమాట అనకుండా వుంటుందా? పైగా మహా ధర్మదాతని బయల్దేరావ్